జ్యోతిరావ్ పూలేకు నివాళి



హెచ్ఏఎల్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న హెచ్ఆర్ సూర్యకుమార్ రౌత్, యూనియన్ నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ హెచ్ఏఎల్‌లో శుక్రవారం జ్యోతిరావ్ పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీజీఎం హెచ్ఆర్ సూర్యకుమార్ రౌత్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ శ్రీహరిరావు, హెచ్ఆర్ చీఫ్ మేనేజర్లు ప్రహ్లాద్, ఓబీసీ సీనియర్ లీడర్ అడ్వైజర్ రాంచంద్రయ్య, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో ఏతఽ వర్షిణి, కాలనీ కార్యదర్శి వెంకటరాజు, జీవానందం, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 35, వంకాయ 28, బెండకాయ 45, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 45, కాకరకాయ 28, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 45, క్యారెట్ 55, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 40, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 16, దోసకాయ 28, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 37, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-25, పచ్చిబఠాణి 100, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి తదితరులు

దీక్షా దివస్‌ను జయప్రదం చేయండి

బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపు

కూకట్‌పల్లి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టారని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. కేసీఆర్ సంకల్పంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీక్షా దివస్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 29న దీక్షా దివస్ సందర్భంగా గండిమైసమ్మ చౌరస్తాలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాలానగర్‌లో..

నేడు జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాలానగర్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం దీక్షా దివస్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. నేడు జరిగే కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ఓల్డ్‌బోయినపల్లిలో..

కూకట్‌పల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేపట్టి స్వరాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని గుర్తుచేస్తూ నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 8.30గంటలకు ఓల్డ్‌బోయినపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కాంతారావు కృతజ్ఞతలు

కూకట్‌పల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌కు అమృత్ భారత్ పథకం ద్వారా రూ.26 కోట్లు మంజూరు చేయించడంపై కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కూకట్‌పల్లి వైపు స్టేషన్ అభివృద్ధి కోసం రూ.10కోట్లు కేటాయించారని, రైల్వేస్టేషన్‌లో అన్ని రకాల వసతులతో సుందరీకరణ పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల వారికి ఇది శుభ పరిణామమన్నారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పన కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో మాధవరం కాంతారావు

గంజాయి సరఫరా చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్ అరెస్ట్

- **580 గ్రాముల గంజాయి స్వాధీనం**

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గంజాయి సరఫరా చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్‌ను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్‌పల్లికి చెందిన గాదె అజయ్ (21) గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇంటింటికీ వెళ్లి గ్యాస్ సిలిండర్లు వేయడం ద్వారా వస్తున్న ఆదాయం సరిపోకపోవడంతో గంజాయి సరఫరా చేయడాన్ని ప్రారంభించాడు. గంజాయి తాగేవారు ఆర్డర్ చేస్తే అజయ్ నేరుగా వారి ఇంటికెళ్లి అందజేస్తున్నాడు. ఈ క్రమంలో కూకట్‌పల్లి ఇస్తావా హోమ్స్ ప్రాంతంలో గంజాయి అమ్మకం జరుగుతుందన్న పక్కా సమాచారం అందడంతో నిఘా పెట్టిన ఎస్‌టీఎఫ్ సిబ్బంది గంజాయి విక్రయిస్తున్న అజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి అతడి వద్ద ఉన్న 580 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని కూకట్‌పల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



గంజాయి విక్రేత అజయ్



గ్యార్మీ షరీఫ్ ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు గోపిశెట్టి రాఘవేంద్ర

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఐక్యత

అల్లాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలోని కబీర్ నగర్‌లో గ్యార్మీ షరీఫ్ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ బ్లాక్ మాజీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యార్మీ షరీఫ్ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత, ప్రేమ, శాంతి పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో మూసాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్, ఆనంద్, వెంకటేష్, జనార్ధన్ పాల్గొన్నారు.



గాయత్రీనగర్ రోడ్డు నెం.7-సిలో పారుతున్న మురుగు

వీధుల్లో పారుతున్న మురుగు

అల్లాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ రోడ్డు నెం.7-సిలో నిత్యం మురుగు పారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఏడాది పొడవునా సమస్య ఉంటుందని, ఎంతో ఇష్టంతో గాయత్రీ నగర్‌లో ప్లాట్లు కొని ఇళ్లు నిర్మించుకుంటే పారిశుధ్యం అధ్వానంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ ట్రెంచ్ నిర్మాణంతో కొన్నాళ్ల పాటు మురుగు సమస్య లేదని, అయితే ఇటీవల మళ్లీ అదే సమస్య తలెత్తుతుండటంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొందంటున్నారు. అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

డిసెంబరు 3న జర్నలిస్టుల మహా ధర్నా

చందానగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ సర్వసభ్య సమావేశం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు సలీంపాషాతో కలిసి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందన్నారు. అక్రిడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. ఉచిత వైద్య సౌకర్యం కల్పించకపోవడంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా డిసెంబరు 3న నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సలీంపాషా మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే యూనియన్ ముందుంటుందన్నారు. ధర్నా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.



ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జర్నలిస్టు యూనియన్ నాయకులు

ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి పూజలు



కాలభైరవ స్వామికి పుష్పాభిషేకం

ఖైల్‌కాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ కాలనీలోని వెంకటేశ్వర, యేగేశ్వరస్వామి దేవస్థానంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయంలో నాలుగు రోజుల పాటు కొనసాగిన షష్ఠి మహోత్సవాలు శుక్రవారం అష్టజ్యోతి నారికేళ బలిప్రదానంతో ముగిశాయి. శుక్రవారం మహోత్సవాల్లో భాగంగా మహాకాల భైరవాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. కాలభైరవస్వామి ఆలయంలో నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు.



జడ్‌సీకి వినతిపత్రం ఇస్తున్న రవికుమార్‌యాదవ్

ప్రజలకు మౌలిక వసతులు కల్పించండి

● జడ్‌సీని కోరిన బీజేపీ నేత రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకు గురువారం వినతిపత్రం అందజేశారు నియోజకవర్గంలోని రోడ్లను విస్తరించాలని, లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద పై వంతెన నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్ శ్మశానవాటికల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్లేశ్, ఆంజనేయులుసాగర్, రవినాయక్, బీజేవైఎం అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.



ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జర్నలిస్టు యూనియన్ నాయకులు

డిసెంబరు 3న జర్నలిస్టుల మహా ధర్నా

చందానగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ సర్వసభ్య సమావేశం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు సలీంపాషాతో కలిసి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందన్నారు. అక్రిడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. ఉచిత వైద్య సౌకర్యం కల్పించకపోవడంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా డిసెంబరు 3న నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సలీంపాషా మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే యూనియన్ ముందుంటుందన్నారు. ధర్నా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.



పూలే విగ్రహానికి నివాళులర్పించిన భెల్ ఉద్యోగులు, కార్మికులు



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుర్ర అనిల్ తదితరులు

జ్యోతిరావ్ పూలేకు ఘన నివాళి

ఖైల్‌కాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేశంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడి బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జ్యోతిరావ్ పూలే సేవలు చరిత్రలో నిలిచిపోతాయని భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే 135వ వర్థంతి సందర్భంగా శుక్రవారం ఉదయం బీహెచ్‌ఈఎల్ కాలనీలోని ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కార్యాలయంలో సభ నిర్వహించారు. సావిత్రి బాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు ఎన్నో పోరాటాలు చేశారని, ఆ ఫలితాలను నేటి తరం అనుభవిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ సంధ్యాకర్, అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగమోహన్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో..

రాయదుర్గం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జ్యోతిరావ్ పూలే వర్థంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు కుర్ర అనిల్ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావ్ పూలే సామాజిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మియాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని నారాయణ కాలేజ్ నుంచి దీప్తిశ్రీనగర్ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, సంతోష్, మల్లేష్, నారాయణ, ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



ప్లకార్డులు చూపుతూ నిరసన తెలుపుతున్న ఎంసీపీఐయూ నాయకులు

ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

మియాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శిలాఫలకం వేసి రెండేళ్లు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని అసంపూర్తిగా వదిలేయడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారని, భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ఎంసీపీఐయూ నాయకులు డిమాండ్ చేశారు. ఎంసీపీఐయూ మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి మాట్లాడుతూ.. మియాపూర్ జడ్‌పీహెచ్‌ఎస్ నిర్మాణానికి 2023లో రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. భవనం అసంపూర్తిగా ఉండడంతో ఇక్కడ చదువుతున్న 900 మంది విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ సుల్తానా బేగం, జి.శివాని తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఓల్డ్ గచ్చిబౌలి 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరానగర్, ఓల్డ్ గచ్చిబౌలి, సెంట్రల్‌మాల్‌లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు. ట్రిపుల్‌ఐటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జేవీ కాలనీ, పద్మశ్రీ గార్డెన్, ఐఎల్‌ఎస్ పార్కు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

గంజాయి సరఫరా చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) గంజాయి సరఫరా చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్‌ను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్‌పల్లికి చెందిన గాదె అజయ్ (21) గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇంటింటికీ వెళ్లి గ్యాస్ సిలిండర్లు వేయడం ద్వారా వస్తున్న ఆదాయం సరిపోకపోవడంతో గంజాయి సరఫరా ప్రారంభించాడు. గంజాయి తాగేవారు ఆర్డర్ చేస్తే అజయ్ వారి ఇంటికి వెళ్లి ఇస్తున్నాడు. కూకట్‌పల్లి ఇస్తావా హోమ్స్ ప్రాంతంలో గంజాయి అమ్మకం జరుగుతుందన్న పక్కా సమాచారంతో నిఘా పెట్టిన ఎస్‌టీఎఫ్ సిబ్బంది గంజాయి విక్రయిస్తున్న అజయ్‌ను అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 580 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని కూకట్‌పల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



మోడల్ యూత్ గ్రామసభలో పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకున్న 'మోడల్ యూత్ గ్రామసభ'

● నవోదయ పాఠశాలలో ప్రదర్శించిన విద్యార్థులు

గచ్చిబౌలి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లిలోని నవోదయ పాఠశాలలో గురువారం నిర్వహించిన మోడల్ గ్రామసభ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. రాష్ట్రంలో జరగనున్న పంచాయతీ ఎన్నికలు, గ్రామ సభలు సహా పలు కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. కేంద్ర విద్య, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల సంయుక్త ఆదేశాల మేరకు మోడల్ గ్రామసభ నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. సుమారు 100మంది విద్యార్థులు సర్పంచులు, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా వివిధ విభాగాల ప్రతినిధులుగా గ్రామ స్థాయిలో జరిగే ప్రతీ కార్యక్రమాన్ని కళ్లకుకట్టినట్లు ప్రదర్శించినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎంఎస్ మైత్రి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు పెంచుకోవడానికి, సమాజాన్ని అర్థం చేసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు.



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలి

గచ్చిబౌలి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.16వేలకు పెంచాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చందుయాదవ్ ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులతో కలిసి కొండాపూర్ జిల్లా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రుల్లో చాలీచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మేనేజ్‌మెంట్ సర్వీస్‌లు, శానిటేషన్ కేర్, సెక్యూరిటీ వాళ్లకు వేతనాలు పెంచాలని కోరారు. కాలపరిమితి ముగిసిన టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లు పిలవాలన్నారు. వేతనాలు పెంచకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌కుమార్, కుమార్‌యాదవ్, కొండల్, నారాయణ, పద్మ, రాజు పాల్గొన్నారు.

ఆటలపోటీల విజేతలకు బహుమతులు అందజేత

హైదర్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ బేతల్ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భరత్‌గౌడ్, దొరబాబు, సుశీల్, రజిత, నవీనా, సరిత, రేవతి తదితరులు పాల్గొన్నారు.


డీసీ మల్లారెడ్డికి సమస్యను వివరిస్తున్న రాజీవ్ గృహకల్ప వాసులు

మౌలిక సదుపాయాలు కల్పించాలి

కుత్బుల్లాపూర్ నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప సముదాయం సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానికులు శుక్రవారం ఉప కమిషనర్ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గృహకల్ప సముదాయం సమీపంలోని ఖాళీ స్థలంలో పోకిరీలు మందు, గంజాయి తాగుతూ అటుగా వచ్చిపోయే వారితో అసభ్యంగా వ్యవహరిస్తున్నారని డీసీకి వివరించారు. ఖాళీ స్థలంలో పార్కును అభివృద్ధి చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన డీసీ మల్లారెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే రాజీవ్ గృహకల్ప వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.


పనులను పరిశీలించి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

● పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పిలుపు

దుండిగల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం (నేడు) జరగనున్న దీక్షా దివస్ కార్యాక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాధవరపు కృష్ణారావు సందర్శించి, ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దీక్షా దివస్ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమర వీరుల త్యాగాల సాక్షిగా జరిగే ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలతోనే స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావు నోట్లో తల పెట్టి పోరాడరని, తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతంగా నిలిచారన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతకు తెలియజేసేలా ఈ దీక్షా దివాస్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గుర్తు తెలియని ట్రాన్స్‌జెండర్ ఆత్మహత్య


ట్రాన్స్‌జెండర్ మృతదేహం

జీడిమెట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 25-30 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని ట్రాన్స్‌జెండర్ హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని చెట్టుకు సున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి చేతిలో ఒక బ్యాగు, సెల్‌ఫోన్ లభించాయి. మృతురాలి వివరాల కోసం పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి పూలే


జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి , నివాళులర్పిస్తున్న మన్నె రాజు తదితరులు

జీడిమెట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా సూరారం పరిధిలోని తెలుగుతల్లి నగర్‌లో పూలే విగ్రహానికి మేడ్చల్ జిల్లా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు నాయకులతో కలిసి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావ్‌పూలే అని, వారి సేవలను గుర్తుంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.నారాయణ, శంకర్, శ్రీనివాస్, రాజు, బాషా, బద్రీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్‌లో..

నిజాంపేట, ఆంధ్రజ్యోతి : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని, వారి అభ్యున్నతికి, మహిళా విద్యకు ఆయన విశేష కృషి చేశారని మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా బాచుపల్లి సాయినగర్‌లోని ఆ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాంబ శివ రెడ్డి, జలగం చంద్రయ్య, రామ్ నర్సయ్య, ఆంజనేయులు, కురుమూర్తి నర్సింగ్, భారతి, పద్మ ఉన్నారు.


నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ తదితరులు

సీపీఐ ఆధ్వర్యంలో ...

పూలే వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ నగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సీపీఐ నాయకులు పాలబిందెల శ్రీనివాస్, ఆశి యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, రమణ, రాహుల్ ఉన్నారు.


రాజీవ్‌గాంధీనగర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి, జోహార్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు


పడిపూజలో పాల్గొన్న ఆగం పాండు, కాసాని వీరేష్


పాల్గొన్న స్వాములు, భక్తులు

స్వామియే శరణం అయ్యప్ప

ఘనంగా మహాపడిపూజ ● అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన బాచుపల్లి

నిజాంపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అరుణ్ గురుస్వామి నేతృత్వంలో పూజా కార్యక్రమం కొనసాగింది. ఉదయం నుంచే మొదలైన ఈ పూజకు భక్తులు భారీగా తరలివచ్చారు. అయ్యప్ప మాలధారులు, భక్తులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత పుస్తకాన్ని ఆగం పాండు విడుదల చేశారు. భజన మండలి జడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకెంతో మేలు

●మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

పేట్‌బషీరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఉమామహేశ్వర కాలనీకి చెందిన తుమ్మ సౌజన్యకుమారి కొంత కాలంగా అనారోగ్యానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. ఆమెకు మెరుగైన చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరయ్యా యి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే


ఎల్‌ఓసీని అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

శ్రీశైలంగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాయకులు బాలప్ప, శ్రీనివాస్, రాఘవేందర్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన జర్నలిస్టు నాయకులు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

●ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు శుక్రవారం ఆయనను పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్‌లోని ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రక్రియను గతంలోనే ప్రారంభమైందని, ప్రస్తుత ప్రభుత్వంలో సంబంధిత శాఖ మంత్రితో ఈ విషయంపై చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు. సూరారంలో నిర్మించ తల పెట్టిన ప్రెస్‌క్లబ్ భవనం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత మేర నిర్మాణం జరిగిందని, మరో రూ. 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైతే మరొ రూ. 20 లక్షలు తన సొంత నిధులతో నిర్మాణం పూర్తి చేయించి, ఆ భవనానికి తన తండ్రి పేరు కూన మాణిక్యం పాండు జర్నలిస్టుల భవనంగా నామకరణం చేసి అందిస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మారుతీసాగర్, సీనియర్ జర్నలిస్టులు టి. శ్రీనివాస్, జి. శేఖర్, కె. వెంకట్, ఆర్ వెంకటేష్‌గౌడ్, వెంకటేష్, శివాజీ, అనిల్‌కుమార్, జగదీశ్వర్ గుప్తా ఉన్నారు.

సైన్స్ క్విజ్ పోటీలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో జిల్లా సైన్స్ క్విజ్, చెకుముకి పోటీలు శుక్రవారం నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన భౌతికశాస్త్రం ప్రొఫెసర్ డాక్టర్ దినకర్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రసంగించారు. సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ ఎన్‌పీ సుందరరాజు, ఉపాధ్యాయులు బురాన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.